# అయ్ హేట్ యూ

## యస్. పురుషోత్తమాచార్య

చుక్కల్లో నుంచి దిగి వచ్చిన రెక్కల విమానంలాంటి మూడు తలుపుల పొడవాటి కారొకటి వచ్చి హోటల్ పోర్టికోలో ఆగిపోయింది.

దర్వాను పరిగెత్తుకుంటూ వెళ్ళి కారు మధ్య తలుపుని తెరుస్తూ వినయంగా సలాము చేసాడు.

ఆరడుగుల ఆజానుబాహువొకతను కారులో నుంచి హుందాగా దిగిపోయాడు. మూడు పదులకు మించని వయసుతో తెల్లటి మీగడ రంగు సూటుతో గంభీరంగా నడిచి వస్తున్న ఆ భారీ విగ్రహాన్ని చూస్తూనే నిలువునా చలించిపోయింది ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్ వరూధిని.

దబ్బపండు రంగు శరీరంతో విశాలమైన నుదురూ... పెద్ద కళ్ళూ, వంకీల జుత్తుతో నవమన్మధుడిలా వున్న ఆ యువకుడు రిసెప్షన్ కౌంటర్ ముందు ఠీవిగా నుంచునిపోయాడు.

"అయాం ప్రవరాఖ్య!... మేడ్ అడ్వాన్స్ రిజర్వేషన్ ప్లీజ్!"

అతని పేరుని వింటూనే సీట్లో తుళ్ళిపడింది వరూధిని. తను చూస్తున్నదీ... వింటున్నదీ... కలో, నిజమో అన్న అనుమానంతో చేతిని గిల్లుకొని చూసిందావిడ. వాస్తవాన్ని గ్రహించి కంగారుతో దిగ్గున లేచి నుంచుంది.

"కెన్ ఐ హావ్ ది కీ ప్లీజ్!" ప్రవరాఖ్య కంఠం గంభీరంగా పలికింది.

"ఎస్ సర్ర్...!" తడబడుతూ రిసెప్షనిస్టుని వెంటనే పిలిపించింది వరూధిని.

రిసెప్షనిస్టు తెచ్చిన రిజిస్టర్‌లో పేజీలని తిరగవేస్తూ ఎందుకో ప్రవరాఖ్య వంక చూసింది వరూధిని అతను ఆమె వంక కూడా చూడకుండా పైన శాండిలర్‌లో వెలుగుతోన్న దీపాల వంక తదేకంగా చూస్తూ వుండటం కనిపించింది.

అది చూసి మొట్టమొదటిసారిగా తననెవరో చెంపపైన ఛళ్ళున చరిచినట్లుగా ఫీలయింది వరూధిని.

ఆ ఫైవ్ స్టార్ హోటల్‌లో స్టార్ అట్రాక్షన్! అతిలోక సుందరిగా పేరు పొందిన తనని అంత నిర్లక్ష్యంగా చూసిన వ్యక్తి ఆమెకింతవరకూ కనిపించలేదు. తనని ఓసారి చూసిన వ్యక్తి వెంటనే తనపైనుంచి కళ్ళని మళ్ళించుకోవటానికి నానా అవస్థపడుతూ వుండటం గమనించి ఎన్నోసార్లు తనలో తానే సగర్వంగా నవ్వుకునేది. కాని ఈ రోజు పరిస్థితి ఉల్టాగా ఉంది. తనే ఆ వ్యక్తిపై నుంచి కళ్ళని మళ్ళించుకోవటానికి అవస్థ పడుతోంది!


అతికష్టంగా అతన్ని చూడటం ఆపి గది తాళాల గుత్తిని రిసెప్షనిస్టు చేతిలో నుంచి తీసుకుని కౌంటర్‌పైన అతని ముందుకి జరిపింది వరూధిని.



ప్రవరాఖ్య కాజువల్‌గా ఆ తాళాల గుత్తినందుకుని వెనక్కి కూడా చూడకుండా వెడుతోండగా అతని వంక బిత్తరపోతూ చూసిందామె. తననీ, తన అందాన్నీ అలా అవమానించిన ఆ తొలి వ్యక్తిపై తనకింకా ఎందుకు కోపం రావటం లేదో ఆవిడ కర్థంకాలేదు.

ప్రవరాఖ్య లిఫ్ట్‌లోనుంచి దిగి వస్తోన్న ఓ వ్యక్తితో చేతులు కలిపి మెత్తగా నవ్వుతూండటాన్ని గమనిం

### కథ వెనుక కథ



ఆ మధ్య త్యాగరాయగానసభలో 'ప్రణయ వరూధిని' అన్న నృత్యనాటికని చూసాను. ఆ నాటికలో ప్రవరుడి వేషం వేసిన అమ్మాయి మనుచరిత్రలోని అల్లసాని వారి వర్ణనకి విభిన్నంగా మోడరన్ గెటప్‌లో కనిపించింది. అది చూడగానే ఆ కథని సోషలైజ్ చేయాలన్న ఆలోచన నాకు వెంటనే కలిగింది.

సాధారణ ప్రేమ కథల్లో ఏదో ఒక పాత్ర నోట 'ఐలవ్ యూ' అన్న వాక్యం పలుకుతూ వుంటుంది. కానీ మను చరిత్రలోని ప్రవరుడి పాత్ర మాత్రం "ఐ హేట్ యూ' అంటూ రంగ ప్రవేశం వేస్తుంది.

ఆ ప్రేరణే ఈ కథకి ఇతివృత్తం.

* ఎస్.పురుషోత్తమాచార్య , 94, డిఫెన్స్ కాలనీ, సైనిక్‌పురి, హైదరాబాద్–500 594.



చింది వరూధిని. ఆ నవ్వుని చూస్తూనే ఆవిడ నోట తడారిపోసాగింది.

'ఎంత అందగాడు!' మనసులోని మాటనే పైకి అనేస్తూ చటుక్కున నాలికని కొరుక్కుందామె.

అది విన్న కౌంటర్ రిసెప్షనిస్టూ, టెలిఫోన్ ఆపరేటర్ లిరువురూ కూడా కిసుక్కుమంటూ నవ్వటం చూచి వారిపై మండిపడింది వరూధిని.

విసుగ్గా రిజిష్టర్‌ని తీసి ర్యాక్‌లో పెట్టబోతూ ఉలిక్కిపడింది... తను ప్రవరాఖ్య వివరాల్ని రిజిష్టర్‌లో వ్రాయటం మరిచిపోయింది. పైగా అతను కూడా రిజిష్టర్‌లో సంతకం చేయకుండా పైకి వెళ్ళాడు. దాంతో కంగారుగా ఆ పుస్తకాన్నందుకుని లిఫ్ట్ వంక పరిగెత్తిందామె.

ప్రవరాఖ్య గది తలుపులు దగ్గరగా చేరవేసి వున్నాయి.

తన కంగారులో తలుపుని తట్టి లోనికి వెళ్ళాలన్న విషయాన్నే మరిచిపోయి లోనికి నడిచింది వరూధిని.

సూట్‌లోకి అడుగువేస్తూనే కొయ్యబారిపోయిందామె.

దుస్తుల్ని విప్పి కేవలం అండర్‌వేర్‌తో మాత్రమేవున్న ప్రవరాఖ్య కాస్త బాత్‌రూంలోకి వెళ్ళబోతూ ఆవిణ్ణి చూసి ఆగిపోయేడు.

అర్ధనగ్నంగా... విశాలమైన ఛాతీతో... హెర్క్యులియస్ మస్క్యులర్ బిల్డప్‌తో వున్న ప్రవరాఖ్య సుందరరూపాన్ని చూడగానే వరూధిని వొళ్ళు కాస్త జల్లుమంది. మనస్సు తీయగా మూలిగింది. కన్ను రెప్పవేయకుండా అతన్నే గమనిస్తూ వుండిపోయింది.

విశ్చేష్టురాలిగా మంచునిపోయిన ఆమెవంక తీక్షణంగా చూసాడతను.

దగ్గరలోనున్న టవల్‌ని వొంటికి చుట్టబెట్టుకుంటూ ఆవిడ వంక కోపంగా నడిచాడు.

"హౌ కెన్ యూ కమిన్ లైక్ దిస్ మిస్? తలుపు తట్టకుండా రావటం మర్యాద అనిపించుకోదు! ప్లీజ్ గో ఎవే!" తలుపు వంక వ్రేలిని చూపుతూ విసుక్కుంటూన్న అతని వంక విచిత్రంగా చూసింది వరూధిని.

ఆడవాళ్ళు బట్టలు విప్పుకుంటున్నప్పుడు మగాడెవరన్నా లోనికొస్తే అక్కడి వాళ్ళు చిందులు త్రొక్కటం సర్వసహజం! కాని ఇక్కడ వొంటరిగా వున్న ఓ మగాడి గదిలోకి తనంతటి అందగత్తె తోసుకుని వస్తే చీదరించుకుంటాడేం?!... ఇతనేం మగాడు!?

వరూధిని ఆశ్చర్యంలో నుంచి తేరుకోకముందే ఆవిడకు మరింతగా దగ్గరకు చేరాడు ప్రవరాఖ్య.

"మిస్ దిసీజ్ టూ మచ్!"

అరుస్తూన్న ప్రవరాఖ్యని అంత దగ్గరగా చూసేసరికి వరూధినికి మతి తప్పుతున్నట్లయింది. బలమైన అతని బాహువుల్లో నలిగిపోతే బావుండున

న్న ఓ తలంపురాగానే ఆవిడ కళ్ళుకాస్త తేలిపోసాగేయి.

అది చూసి ప్రవరాఖ్య కళ్ళు నిప్పులుగా మారిపోయేయి.

"మిస్!" గది అదిరిపోయేలా అరిచాడతను.

ఆ అరుపుకు రంగుల కల చెదిరిపోయి ర. లోకంలోకి వచ్చింది వరూధిని.

"సర్... సర్ర్! మీరు రిజిస్టర్‌లో ఎంట్రీలు చేసి సంతకం పెట్టలేదు..." తడబడుతోన్న ఆవిడ చేతిలోని రిజిస్టర్‌ని లాక్కుని సంతకం చేయడం కోసం బల్లవంక నడిచేడు ప్రవరాఖ్య.

రిజిస్టర్‌ని ఆవిడ చేతికందిస్తూ గది తలుపుని తెరచి ఓ ప్రక్కగా నుంచుని పోయేడతను.

తనని అతనలా గదిలో నుంచి తరిమేయటం ఎంతో బాధాకరంగా వున్నప్పటికీనీ అతని రూపం మాత్రం ఆవిడపై బలమైన ముద్రని వేసింది. అతని అందాన్నే మననం చేసుకుంటూ లిఫ్ట్ వంక నడిచింది వరూధిని.

అంతటి అందాలరాశి వరూధిని వదనంలో తొలిసారిగా విచారాన్ని చూసి అవాక్కయి నుంచుని పోయింది రిసెప్షనిస్టు. టెలిఫోన్ ఆపరేటర్ కూడా కళ్ళు తేలవేస్తూ ఆవిడనే చూస్తూ వుండిపోయింది.

సీట్లోకి చేరగిలబడిపోయిన వరూధిని ఆలోచనల్లోకి జారిపోయింది.

తనింతవరకూ ఏ మగాణ్ణీ అంత శ్రద్ధగా గమనించలేదు. అందగత్తెనన్న అహంతో మగాళ్ళతో చెలగాటం అలవాటయిన తనకిదో పెద్ద దెబ్బ! ఏ మగాడి గురించి కూడా ఆలోచించే మనస్తత్వం లేని తన మనసు నిండా ప్రవరాఖ్య నిండిపోవటం తనకే ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. తననింతగా ప్రభావితం చేసిన అతని అందం తనకి పిచ్చెక్కిస్తోంది! వొళ్ళంతా వేడెక్కిపోయి ఆవిర్లు కమ్ముకుంటున్నాయి! ఇదో కొత్త అనుభవం!...

దిగ్గునలేచి గబగబా పూల్ వంక నడిచింది వరూధిని.

స్విమ్మింగ్ పూల్‌ని క్లీన్ చేస్తున్న అటెండర్ కాస్త వరూధిని సరాసరి వచ్చి జారిపడినట్లుగా నటిస్తూ నీళ్ళలో పడిపోవటం చూచి తెల్లమొహం వేసాడు.

చల్లటి నీరు వొంటికి తగిలిన ఓ పదిక్షణాలకి వరూధిని తాపం తగ్గటం ప్రారంభించింది. మెల్లిగా ఈదుతూ వొడ్డుకొచ్చి డ్రెస్సింగ్ రూంవంక పరిగెత్తింది.

దుస్తులు మార్చుకుని లాబీలోకి రాగానే అప్పుడే ఆగిన లిఫ్ట్‌లోనుంచి బయటికి వస్తూన్న ప్రవరాఖ్య కనిపించాడామెకి.

ఫ్రంట్ ఆఫీసు వంక నడుస్తూన్న అతన్నే గమనిస్తూ తన సీటువంక నడిచిందామె.

వయొలెట్ కలర్ ఫుల్ సూటులో పచ్చని శరీరంతో షూటింగ్‌కి అటెండవుతూన్న హీరోలా వున్నాడు ప్రవరాఖ్య.

వెళ్ళి అతని ముందు మూగగా నుంచునిపోయింది వరూధిని.

ఆమె వంకోసారి తిరస్కారంగా చూస్తూ తాళం చేతులగుత్తిని రిసెప్షనిస్టు వంక విసిరాడు ప్రవరాఖ్య.

తనవలా తీసి పారేసినట్లుగా చూస్తూ సీరియస్‌గా వెళ్ళిపోతున్న అతని వంక దిగాలుగా చూస్తూ వుండిపోయింది వరూధిని.

ఆవిడలా దిగులుపడటం చూసి ప్రక్కనేవున్న రిసెప్షనిస్టు టెలిఫోన్ ఆపరేటర్లు కాస్త చెవులు కొరుక్కోసాగేరు.

ప్రవరాఖ్యని చూస్తూనే దర్వాను గ్లాసు డోర్‌ని తెరిచి తలని మోకరించేడు.

జేబులోంచి తీసిన ఓ వంద నోటుని దర్వాను చేతిలో వుంచి ఎదురుగా ఆగిన రెక్కలవిమానంలో మాయమయిపోయిన ప్రవరాఖ్యని చూడగానే వరూధినికి పరిసగాలన్నీ నిర్జీవంగా తోచాయి. నిస్సారమైన చూపులతో నిస్పత్తువగా కుర్చీలోకి జారిపోయింది.

మధ్యాహ్నం ఎవరో ప్రవరాఖ్య గురించి కౌంటర్‌లో విచారించటం గమనించి ఆ వంక ఆసక్తిగా నడిచింది వరూధిని.

ఓ ఇద్దరు అపరిచిత వ్యక్తులు కౌంటర్ ముందు



# అలవాటు

శోభనం రోజు-

త్వరగా రావాలి మంచంపైకె...

తొందర చేశాడు చంద్రం

అబ్బా! నాకు నేలమీదే అలవాటండీ

—చెప్పింది మణి

—బి.వి.అమృతరావు (సాలురు)

కనిపించారు.

మధ్యాహ్నం డ్యూటీమారిన రిసెప్షనిస్టుకు ప్రవరాఖ్య గది గురించి చెప్పొద్దని ముందు సూచనలేవీ లేవు.

ఆ ఇద్దరు వ్యక్తులూ లిఫ్ట్ వంక నడుస్తూండటం

చూడగానే వరూధినికి మనస్సులో ఏదో అనుమానం పొడసూపింది. దాంతో వెంటనే వారి వెనకాలే పరిగెత్తింది.

ఆ వచ్చిన వాళ్ళిద్దరూ ప్రవరాఖ్యగదిని మారు తాళం చెవులతో తెరిచిలోనికెళ్ళటం చూసి భయంతో వెనక్కడుగు వేసిందామె. వాళ్ళలా అనధికారంగా లోనికెళ్ళటం నేరం కాబట్టి ఆ విషయాన్ని హోటల్ సెక్యూరిటీకి తెలుపవలసిన బాధ్యత ఆమె మీద వుంది. కాని ఎందుకో ఓ క్షణం ఆలోచించి కారిడార్ వెనుక పక్కనున్న కిటికీ బ్లైండ్స్ కర్టెన్ సందుల్లోనుంచి ఆ గదిలోకి తొంగిచూసింది.

గదిలోకి వెళ్ళిన ఆ ఇద్దరిలోనుంచీ ఒకతను రిఫ్రిజిరేటర్‌లోనుంచి మంచినీళ్ళ సీసాలన్నింటిని బయటకి తీస్తూ ఓ బల్లమీద పెడుతున్నాడు. రెండవవాడు తన జేబులోనుంచి ఓ చిన్నసీసాని తీసి అందులోని ద్రావకాన్ని ఆ వాటర్ బాటిల్స్‌లో చుక్కలు చుక్కలుగా వేస్తున్నాడు.

అది చూడగానే వరూధినికి విషయం బోధపడిపోయింది. ప్రవరాఖ్య త్రాగబోయే నీటిలో విషాన్ని కలిపేస్తున్నారా ఇద్దరూ.

ఆవిడలా చూస్తుండగానే వాళ్ళు బయటికి వచ్చి గదికి తాళంవేసి ఏమీ ఎరగనట్లుగా వెళ్ళిపోతూన్న విషయాన్ని గమనిస్తూ కూడా నోటమాట లేక అవాక్కయినుంచుని పోయింది వరూధిని.

వాళ్ళు కనుమరుగు కాగానే తన ఉద్యోగ ధర్మం జ్ఞాపకం వచ్చిందామెకి. వాళ్ళలా హోటల్ గదిని బ్రేక్ఓపెన్ చేయటాన్ని రిపోర్టుచేయాలనుకుంటూ టెలిఫోన్ వంక పరిగెత్తబోయి ఒక్కన ఆగిపోయింది.

వాళ్ళులోపల వున్నప్పుడు రెడ్‌హేండెడ్‌గా పట్టించవలసింది పోయి ఇప్పుడు రిపోర్టు చేయటమంత సబబుగా తోచలేదామెకి. దాంతో తర్వాత కర్తవ్యం ఆమెని వెన్నుతట్టింది.

...ప్రవరాఖ్య గదిలోని ఫ్రిజ్‌వాటర్ బాటిల్స్‌ని వెంటనే మార్చాలి!...

గబగబా రూం సర్వీస్ డిపార్టు వంక పరుగుతీసింది వరూధిని.




# ఫస్ట్‌నైట్

"మొదటిరాత్రి మీ ఆయన నీతో మాట్లాడిన మొదటిమాట ఏమిటే...?"


"ఇప్పుడివన్నీ ఎందుకు రజనీ! హాయిగా నిద్రపోక" అన్నాడే!

!!!

—డి.కె.చదువుల బాబు
(పెద్ద పసుపుల)




కార్టూన్ పోటీలో మూడవ బహుమతిపొందిన కార్టూన్





"నేనే గనక అప్పుడు బ్రతికుంటే నరకాసురుడ్ని చావనిచ్చేవాడ్ని కాదు"

"ఎందుకనీ?"

"మరి వాడు చచ్చినరోజున అయ్యే ఖర్చంతా మనమే కదటండీ భరిస్తున్నాం—"

"...??"

—పద్మశ్రీ (మాణిక్యారం)

ఆవిడలా వెళ్ళిందో లేదో తనగదిలోకి ప్రవేశించాడు ప్రవరాఖ్య. వచ్చీరావడంతోనే ఫ్రిజ్ దగ్గరికి వెళ్ళి ఓ సీసాలోని నీళ్ళని గ్లాసులో పోసుకుని త్రాగబోయాడు.

సుడిగాలిలా గదిలోకి దూసుకొచ్చిన వరూధిని కాస్తా అతని నోటిముందు గ్లాసుని లాగి విసిరికొట్టింది.

అది చూసి కోపంతో ఆవిడ చెంపని ఛెళ్ళుమనిపించాడు ప్రవరాఖ్య.

ఆ దెబ్బతిని కూడా బాధలేనట్లుగా మత్తుగా కళ్ళుమూసుకుని నుంచునివున్న ఆమెని చూసి ఇంకా ఏం చేయాలో తోచలేదతనికి. ఇంతలో రూంబాయ్ గదిలోకి రావటంతో వరూధినిలో కదలిక ఏర్పడింది.

కోపంతో బుసలుకొడుతున్న ప్రవరాఖ్యని అతని మానాన అతన్ని వదలేసి పరిగెత్తి ఫ్రిజ్‌లోని సీసాలన్నింటినీ బాత్‌రూంలో ఖాళీచేసుకొచ్చింది వరూధిని. రూంబాయ్ కొత్తమంచినీళ్ళని ఫ్రిజ్‌లోకి చేరుస్తుండగా ప్రవరాఖ్య అరిచేడు.

"వాటాల్ దిస్ ఐసే?"

కోపంలోవున్న అతనికప్పుడేం చెప్పినా చెవికెక్కదనుకుంటూ రూంబాయ్ ని తీసుకుని గదిలోంచి వెళ్ళిపోయింది వరూధిని.

"డామిట్!" అంటూ తలుపుని కాలితో తన్ని మంచం వంక నడిచాడు ప్రవరాఖ్య.

సాయంకాలం ఆరుకావచ్చింది. తన డ్యూటీని ముగించుకుని ఇంటికి వెళ్ళబోతూ జరిగిన విషయాన్ని ప్రవరాఖ్య చెవిన వేయటం మంచిదనే ఉద్దేశ్యంతో తిరిగి అతని గదిని చేరుకుంది వరూధిని.

ప్రవరాఖ్య గది ఎప్పటిలానే దగ్గరగా వేసివుంది. లోపల అలికిడి వినిపించకపోవటంతో మెల్లిగా త్రోసుకుని గదిలోకి ప్రవేశించి కొయ్యబారిపోయింది వరూధిని.


మంచం మధ్య విస్కీగ్లాసుతో కూచుని వున్న ప్రవరాఖ్య కళ్ళు ఆమెని చూడటంతోనే నిప్పులు చెరిగాయి.

"వై ఆర్ యూ డిస్టర్బింగ్ మీ ఎవ్వరిచ్చైం?" అంటూ కోపంతో గ్లాసుని ఆమెపైకి విసిరాడు



# కార్టూన్స్ వేయడం ఎలా? (43)

## *సత్యమూర్తి సలహాలు






* బి.వి. సత్యమూర్తి, శ్రీ సత్యసాయి డిజైనింగ్ స్టూడియోస్
11–4–661, రెడ్‌హిల్స్, హైదరాబాద్–500 004.

ప్రవరాఖ్య.

గ్లాసు ఆమె తలని తాకుతూ వెళ్ళి ప్రక్కనే వున్న సోఫాలో పడిపోయింది. అతనలా తనని కొట్టినా కూడా తనకెందుకు కోపం రావటంలేదో వరూధినికి మళ్ళీ అర్థంకాలేదు.

నోరువిప్పి జరిగింది చెప్పబోతూన్న ఆమెని బయటకు పంపే ఉద్దేశ్యంతో విసురుగా లేవబోయాడు ప్రవరాఖ్య. కాని అతని వొళ్ళు స్వాధీనాన్ని తప్పటంతో తూలి ఆవిడపైన పడ్డాడతను. అతని బరువుకు మంచంలో వెల్లకిలా పడిపోయిందామె.

ప్రవరాఖ్య కౌగిలిలో అంతా మరిచిపోయింది వరూధిని. కళ్ళకి మగత కమ్ముకుని వస్తున్న క్షణంలో దిగ్గున లేచాడతను.

"గెటవుట్!" అంటూ లాగి ఆమెని ఒతోపు తోసాడు తను.

అమృతభాండం బద్దలైనట్లుగానూ, ఆకాశం లోనుంచి నేలకూలినట్లుగానూ ఫీలవుతూ మొదటిసారిగా ప్రవరాఖ్య త్రుణీకారంవల్ల అవమాన భారంతో బరువుగా గది బయటకు నడిచింది వరూధిని.

మర్నాటి ఉదయం డ్యూటీలోకి వస్తూనే షాక్ తింది వరూధిని. హోటల్ రిజిస్టరులో ప్రవరాఖ్య రాత్రే గదిని ఖాళీచేసినట్లుగా వ్రాసి వుంటంతో ఆవిడ మనసంతా వికలమైపోయింది. నిరుత్సాహం నిలువు నా కమ్ముకోగా నీరసంగా కుర్చలోకి జారిపోయింది.

మధ్యాహ్నం పన్నెండుగంటలదాకా యాంత్రికంగా పనిచేసుకుంటూ పోయింది వరూధిని. అది ఆవిడ భోజనం సమయం కావటంతో రెస్టారెంట్‌వైపు వెళ్ళబోయిందల్లా ఆశ్చర్యంతో బిగిసుకుపోయింది.

వెలుపల పోర్టికోలో ఆగిన కారులోనుంచి దిగుతున్నాడు ప్రవరాఖ్య!!. కలా!? నిజమా?!

వరూధిని మనస్సు ఆనందంతో పొంగిపోయింది. అతను వచ్చి కౌంటర్ ముందునుంచోగానే రిసెప్షనిస్టు కాస్తా అంతక్రితం ప్రవరాఖ్య ఖాళీచేసి వెళ్ళిన గదినే తిరిగి అలాట్‌చేసింది.

రిజిస్టర్‌లో సంతకం చేయబోతూ ప్రక్కనేవచ్చి నుంచున్న వరూధిని చూస్తూ మందహాసం చేసాడతను. అతని మొహంలో తొలిసారిగా నవ్వుని చూడగానే వరూధిని పైవెన్నెల కురిసింది.

ర్యాక్‌లోనుంచి తీసిన తాళాల గుత్తినందుకుంటూ వరూధిని చేతిని కావాలన్నట్లుగానే తాకాడతను. దాంతో ఆమె వొళ్ళు కాస్తా జల్లుమంది.

లిఫ్ట్‌వంక వెడుతూన్న వాడల్లా అతనెందుకో వెనక్కి తిరిగిచూసాడు. ఆచూపుకాస్తా వరూధిని గుండెల్లోకి బాకులా దిగపడింది. తీయని బాధ కాస్తా ఆవిడ నరనరాల్లోకి పాకసాగింది.

అతికష్టంగా ఓ అరగంటసేపు సీట్లో గడపగలిగింది వరూధిని. ఆలోచన లామెని అంతసేపూ ఉక్కిరిబిక్కిరి చేసేయి.

ప్రవరాఖ్యలో ఎంతమార్పు!?... నిన్న జరుగరానిదేదో జరిగివుంటుంది...! అందుకే అలా విపరీతంగా ప్రవర్తించి వుంటాడు... ఇవాళ తన పొరపాటుని గ్రహించి వుంటాడు... అందుకే కాబోలు ఆ చూపూ... ఆ నవ్వూ!!

ఆలోచిస్తూన్న వరూధిని తటాలున ఉలిక్కిపడింది. అతని కళ్ళల్లో తనకి ఆహ్వానం కనిపించింది!! తను ఆ విషయాన్ని ఆలస్యంగా గుర్తిస్తోంది...!

దాంతో వరూధిని ఇహ నుంచోలేకపోయింది. మెల్లిగా లిఫ్ట్‌వంక నడిచింది. దగ్గరగా వేసి వున్న తలుపుని తెరుచుకుని లోనికొచ్చి నుంచుని పోయిన ఆ అందాల రాశివంక ఆశ్చర్యంగా చూసాడతను. మంచంలో నుంచి దిగ్గున లేచివచ్చి ఆమె ముందునుంచుని పోయేడు.

వరూధిని తలొంచుకుని నుంచునిపోయింది మౌనంగా.

అతను మెల్లిగా తన కొనగోట ఆవిడ చుబుకాన్ని తాకాడు.

అతని స్పర్శ సోకగానే ఆవిడ వొళ్ళు విపంచిలా జలదరించింది. చెమర్చిన కళ్ళతో అతని గుండెల్లో గువ్వలా వొదిగిపోయిందామె. విశాలమైన అతని ఛాతీకి తన మొహాన్ని రుద్దుకుంటూ మత్తుగా పలికింది వరూధిని.

"నిన్న మీపై హత్యాప్రయత్నం జరిగిందన్న విషయం మీకు తెలియదు...! అతికష్టంగా మిమ్మల్ని కాపాడుకున్నాను... అది తెలుసుకోకుండా మీరు నన్ను కొట్టారు!... అవమానించారు...! ఎనీవే!... టుడే యూ ఆర్ టూ గుడ్!.... ఐ... ఐ లవ్ యూ!..."

అది వింటూనే అతని కళ్ళు అగ్నిగోళాలయ్యాయి. "మైగాడ్!... నీవా నా ప్రయత్నానికి అడ్డుపడింది...? వాణ్ణి అంతం చేయాలన్న నా మాస్టర్ ప్లాన్‌ని భగ్నంచేసింది. నీవన్నమాట?... వాణ్ణి నీవు కాపాడుకున్నావా!?... ఇప్పుడు వాడనుకునే నా దగ్గరకు వచ్చావా?... యూ డెవిల్!..." కసితో వరూధినిని మంచంపైకి విసిరి ఆమెపైకి దూకాడతను.

వెల్లకిలా పడిపోయిన తనపై అతనలా విరుచుకు పడటంతో క్షణం విలవిలలాడిపోయింది వరూధిని. కాని ఆ మరుక్షణం నుంచే ఆ బాధని అనుభవించటానికి ఆమె శరీరం కాస్తా సిద్ధపడసాగింది. అలా దాదాపు ట్రాన్స్‌లోకి వెడుతోన్న ఆమె అతని ప్రవర్తనలోని మార్పుని గుర్తించలేకపోయింది.

— తన అధరాలు చిట్లిపోయి రక్తసిక్తాలవుతున్నా... అతని గోళ్ళు తన వొళ్ళుని కాట్లువేస్తున్నా... తన ఉత్తుంగవక్షస్థలం రబ్బరులా నలిగిపోతున్నా... తన ఘనజఘన ద్వయం అతని బలానికి నజ్జునజ్జ అవుతున్నా కూడా తనని ఆక్రమించుకున్న వ్యక్తి 'ప్రవరాఖ్య' కాడనీ... అతని కవల తమ్ముడు 'ప్రద్యుమ్న' అని తెలుసుకోలేని వరూధిని కాస్తా ఆ తొలి అనుభవంతో ఏదోపిచ్చి మాలోకంలో తేలిపోసాగింది.

*



### అనుభవం

సంగీత దర్శక జంటలను ఇంటర్వ్యూ చేస్తూ —

"మీరు సినిమాలకు సంగీతం సమకూర్చక ముందు ఏం చేసేవారు?"

"ఆయన బిందెలకు, నేను బకెట్లకు మాట్లు వేసేవాళ్ళం"

"హా!"

—డి.సత్యారావు (విశాఖపట్నం)




### ఎవరబ్బా

"నా దృష్టిలో తెరమీద నటించేవారికన్నా నిజజీవితంలో నటించేవారి నటనే గొప్పదని నా అభిప్రాయం. వారే గొప్పనటులు" అంటున్నాడు వెంకటేష్

ఇంతకీ ఆయన దృష్టిలో ఆ గొప్ప నటులెవరబ్బా!?

—ఉమాహరి



కార్టూన్ పోటీలో మూడవ బహుమతిపొందిన కార్టూన్